శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కొండబిట్రగుంటలో పౌర్ణమి గరుడ సేవ



**బిట్రగుంట, జనవరి 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం పుష్యమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిని గరుడ సేవపై ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ప్రతి మాసంలో పౌర్ణమి సందర్భంగా టిటిడి తరహాలో గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ గరుడ సేవకు ఉభయకర్తలుగా ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి దంపతులు వ్యవహరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## ఆదాయంలో రాష్ట్రంలోనే ఎఎస్‌పేట దర్గా ప్రధమస్థానం



**ఏఎస్‌పేట జనవరి 25 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ సయ్యద్ ఖాజానాయబ్ రసూల్ వారి దర్గా హుండి లెక్కింపు కార్యక్రమం పూర్తి అయిందని వక్‌బోర్డు దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ రాష్ట్ర వక్‌బోర్డు అధికారులు ఇబ్రహీంబేగ్,గౌస్‌మొహుద్దీన్‌లు తెలిపారు. ఈ మేరకు ఒక కోటి 61 లక్షల 798 రూపాయాలు నగదు రూపేణ దర్గాకు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దర్గా కార్యలయంలో ఇఒ మహ్మద్‌హుసేన్ అధికారులు స్దానిక విలేకర్లతో మాట్లాడుతు గత 11 నెలల అనంతరం దర్గా హుండి లెక్కించడం జరిగిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వక్‌బోర్డు అధికారులు రెవిన్యూ అధికారులు దర్గా సజ్జాదన్‌షీన్ ఎస్‌జిఎన్ హఫీజ్ బాషా మరియు పోలీసులు సమక్షంలో లెక్కింపు కార్యక్రమాన్ని గత వారం రోజుల నుండి ప్రారంభిండం జరిగిందని తెలిపారు. ఈమేరకు దర్గాలో మొత్తం 17 హుండీలకుగాను ఒక కోటి 61 లక్షలా 798 రూపాయాలు నగదు రూపేణ 26 గ్రాముల 70 మిల్లి బంగారు రూపేణ ,7కేజిల 149 గ్రాములు వెండి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే 11 నెలలకు సంబందించి దర్గాకు 97 లక్షల రూపాయాలు విరాళాలు భక్తుల నుండి వచ్చినట్లు పేర్కున్నారు. మొత్తం దర్గా ఆదాయం 11 నెలలకు సంబందించి 2 కోట్లా 58 లక్షల రూపాయాలు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో దర్గాకు వచ్చిన ఆదాయం ఎక్కడాలేదని ఏఎస్‌పేట దర్గా మొదటి స్దానంలో నిలిచినట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుదంతో సమానమని దీనిని సక్రమంగా వినియోగించుకొనేలా ఓటర్లు చొరవ తీసుకోవాలని కోవూరునియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి తెలిపారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం 14వజాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పూర్తిస్థాయిలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని మంచి దక్షత కలిగిన నేతను ఎన్నుకొనేందుకు ఈ ఓటు కీలకమని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటైందని అనంతరం 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఓటర్ల నమోదు ప్ర క్రియ అనేది నామినేషన్ గడువు వరకు నమోదు చేసుకొనే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని మంచి దక్షత కలిగిన నేతను ఎన్నుకొనేందుకు ఈ ఓటు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రాధమిక దశ నుంచి విద్యార్థులు కూడా ఓటు హక్కుపై తల్లిదండ్రులు, చుట్టు పక్కల వారు ఓటు వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇన్‌చార్జి తహసీల్థారు సీహెచ్ సుబ్బయ్య, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ , ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఆర్ఐ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ సుధా, గ్రామ రెవిన్యూ అధికారులు నాగేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, జయరాజ్, జ్యోతి, బీఎల్‌వోలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉత్తమ బీఎల్‌వోగా ఎంపికైన ఆరు మంది బీఎల్‌వోల మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

**- బీఎల్‌వోలకు ఘన సన్మానం**

కోవూరు నియోజకవర్గ స్థాయి ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఆరు మంది బీఎల్‌వోలకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి చేతుల మీదుగా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కోవూరు మండలానికి సంబంధించి లేగుంటపాడు వీఆర్‌వో ఎం. నాగేశ్వరరావు, కొడవలూరు మండలానికి సంబంధించి మహిళా పోలీస్ బి. మేరీ హెప్సిబా, విడవలూరు మండలానికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె. సావిత్రమ్మ, ఇందుకూరుపేట మండలానికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి. ప్రవల్లిక, బుచ్చిరెడ్డిపాలెం రూరల్‌కు సంబంధించి వెల్ఫేర్ అసిస్టెంట్ మహతి, అర్బన్‌కు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె. పూజిత అవార్డులు కైవసం చేసుకున్నారు.

## గవర్నర్ నుంచి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి25,ప్రభాతవార్త** 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం నెల్లూరు సిటీ 117అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వికాస్ మర్మత్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతులమీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెన్ అవార్డును అందుకున్నారు.విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమారి మీన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆ అవార్డు అందుకోవడం విజయం సాధించడంలో నెల్లూరు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన నిరంతర మార్గదర్శకత్వమని ఆయన పేర్కొన్నారు.117నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి ఏఈఆర్‌ఓలు,బిఎల్ఓ సూపర్వైజర్లు,ఎన్నికల విభాగం అపరేటర్లు కృషికి అంకితంచేయబడిందని కమిషనర్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రధానంగా నియోజకవర్గ వ్యాప్తంగా 104ఓటరు ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,ఇంటి నెంబర్ ఆధారంగా పోలింగ్ స్టేషన్లను అనుసంధానంగా చేయడం,అన్ని రకాల (6,7,8) దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,పారదర్శకంగా సవరణలు చేపట్టడం,నూతన ఓటర్లకు అర్హత కల్పించే అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా 60వాహనాలతో ప్రచారం కల్పించడం,అపార్డుమెంట్ పరిధిలోని ఓటర్లను ఒకేపోలింగ్ కేంద్రానికి అనుసంధానించడం,కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఒకే పోలింగ్ కేంద్రంలో వచ్చే విధంగా జాబితాలో మార్పులు చేయడం,ఎక్కువ సంఖ్యలో అర్హులైన నూతన ఓటర్లకు అవకాశం కల్పిస్తూ పారదర్శకంగా జాబితాలో చోటు కల్పించడం వంటి అంశాలను ఎన్నికల సంఘం పరిగణలోఒకి తీసుకుని అవార్డును బహూకరించారని కమిషనర్‌వివరించారు.

## దేశభవిష్యత్‌ను మార్చే శక్తి ఒక్క ఓటుకే ఉంది




**నెల్లూరు అర్బన్,జనవరి25,ప్రభాతవార్త** భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యంత విలువైన ఓటుహక్కును నైతిక విలువలతో ప్రతిఒక్కరూ వినియోగించుకుని దేశ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డిఆర్‌వో లవన్న,ఆర్డివో మలోలా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్ధులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత 1950జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఆవిర్భావమైందని,ఈ సందర్భంగా పురస్కరించుకుని ప్రతి ఏడాది జవవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకున్నట్లు చెప్పారు.మనం నిర్వహించుకుంటున్న ఉగాది,మదర్స్‌డే,ఉమెన్స్‌డే వంటి ప్రముఖ కార్యక్రమాలతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, సుమారు 96కోట్ల ఓటర్లు ఉన్న మన దేశంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరపుకోవడం మనందరికి గర్వకారణంగా భావించాలన్నారు.

**దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉంది**

జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని,ఓటుహక్కుతోనే సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని,5ఏళ్ల ఒకసారి వచ్చే ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మనందరం స్వేచ్ఛగా జీవించాలంటే మెరుగైన ప్రభుత్వ పరిపాలన అవసరమని,అది కేవలం ఓటుహక్కు ద్వారానే సాధ్యమని,సరైన పద్ధతిలో విలువైన ఓటుహక్కును అందరూ వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

**సీనియర్ ఓటర్లకు సత్కారం:**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ధాలుగా ఓటుహక్కు వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లు కెవి చలమయ్య, జగన్నాధం,అరుణాచలం తదితరులను కలెక్టర్ ఈ సందర్భంగా సత్కరించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు కెవి చలమయ్య ఓటు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల ఉపన్యాసాలు:**

తొలిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థుల ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఓటుహక్కును అమ్ముకుంటే మనల్ని మనం అమ్ముకున్నట్లేనని,భాగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని ఓటు హక్కును వినియోగంచుకోవాలని గొప్ప సందేశంతో విద్యార్థుల తమ ఉపన్యాసాలు వివరించారు.ఓటు గొప్పతనాన్ని వివరించిన కృష్ణచైతన్య,కళాశాలకు చెందిన లక్ష్మీనరసింహ, వర్ష,సాధిక్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం భారత ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ సందేశాన్ని విద్యారులకు వినిపించారు.విద్యార్థులచే ఓటుహక్కు ఆవశ్యకతను తెలిపేలా ప్రతిజ్ఞ చేయించారు.తొలుత నగరంలోని గాంధీబొమ్మ నుండి కలెక్టరేట్ వరకు అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఓటుహక్కు గొప్పతనాన్ని తెలుపుతూ నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగరప్రజలకు ఓటు విలువ మరోసారి గుర్తుచేసేలా విజయవంతంగా సాగింది.ఈ కార్యక్రమంలో నుడా వీసీ బాపిరెడ్డి,ట్రాఫిక్ డిఎస్పీ సుబహాన్ ,మున్సిపల్ అడిషనల్ కమిషన్ శర్మద,నెల్లూరు రూరల్,అర్బన్ తహశీల్దార్లు నిర్మలానంద బాబా, సోమ్లానాయక్, ఎంఈవో తిరుపాల్,ఎన్ఐసి డిఐఓ సురూష్,డిటిసిపివో దేవీకుమారి,వెవెన్యూ అధికారులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలైన అడ్డుపెట్టి కంటైనర్ టర్మినల్‌ను ఆపేస్తాం



**ముత్తుకూరు, జనవరి25, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో కార్యకలాపాలు ఆగడం,కంటైనర్ టర్మినల్ తరలిస్తున్నారని వస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కంటైనర్ టర్మినల్‌ను తరలించేందుకు సిద్ధంగా ఉన్నారిన,అది పూర్తి అవాస్తమన్నారు.ఈ విషయాన్ని పోర్టు యాజమాన్యం కూడా ఖండిస్తుందన్నారు.ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఒకవేళ కంటైనర్ సర్వీసులను యాజమాన్యం తొలగించేందుకు నిర్ణయం తీసుకుంటే తనొక్కడినే పోరాటం చేస్తానన్నారు.కంటైనర్ సర్వీసులు పోర్టుకు అనుసంధానంగా పనిచేయాలే తప్ప ఏ ఒక్క సర్వీసు కూడా పోర్టు నుండి తొలగించేది లేదని,అలా తొలగిస్తే ఒప్పుకోమని మంత్రి అన్నారు.కంటైనర్ సర్వీసులో పనిచేస్తున్న ఏ ఒక్క ఉద్యోగికి నష్టం జరగకుండా అండగా ఉంటామన్నారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కాసుల కోసం దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.పనిచేసే కార్మికులను రెచ్చగొట్టడం ఆయనకు ఆనవాయితీ అన్నారు. పోర్టు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిందని దివంగత ముఖ్యమంత్రి రాజేశేఖర్‌రెడ్డి,తనయుడైన జగన్మోహన్‌రెడ్డి పోర్టు అభివృద్ధికి కృషి చేస్తున్నారని,పోర్టు అనుసంధానంగా పరిశ్రమలు వస్తాయని అది సోమిరెడ్డి గ్రహించాలన్నారు. ఉద్యోగులను, కార్మికులను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, నెల్లూరు శివప్రసాద్,మునుకూరు రవికుమార్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి,జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య, కోఆప్షన్ సభ్యులు జమీల్, సర్పంచ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సురక్షిత తాగునీరు అందించాలన్నదే విపిఆర్ ఫౌండేషన్ ధ్యేయం



**బిట్రగుంట, జనవరి 25 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత తాగునీటిని అందించాలన్నదే విపిఆర్ ఫౌండేషన్ ధ్యేయమని విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగులవరం, బంగారుపాళెం, జువ్వలదిన్నె గ్రామాలతో పాటు కావలి రూరల్ మండలం సర్వాయపాళెం గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2017 సంవత్సరంలో ఉదయగిరిలో తొలుత మినరల్ వాటర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటి వరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 125 గ్రామాలలో ప్రజలకు సురక్షిత అమృత దార పథకం కింద తాగునీటిని అందిస్తున్నామన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్లు మెయిన్‌టెనెన్స్ కూడా తమ ఫౌండేషనే భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మన్ననలు పొందుతున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా మీ ఆశీస్సులతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. కావలి నియోజకవర్గం నుండి మూడో సారి కూడా ఎమ్మెల్యే ఎన్నికలలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోటీ చేయనున్నారని, అలాగే లోక్‌సభకు తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. మా ఇరువురిని ఎన్నికలలో గెలిపిస్తే మీకు ప్రజోపకరమైన పనులు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ శాసనసభకు తనను, లోక్‌సభకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే పారిశ్రామికవేత్త, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుతో కలిసి కావలి నియోజకవర్గాన్ని కనకపట్నంగా తయారు చేస్తామని చెప్పారు.ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యులువేమిరెడ్డికి, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడుతో పాటు పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి యూనిట్‌ను ప్రారంభించిన మెప్మా పీడీ రవీంద్ర



**నెల్లూరు టౌన్, జనవరి 25, ప్రభాతవార్త** నెల్లూరు పట్టణ సమాఖ్య యొక్క పట్టణ ప్రగతి యూనిట్స్‌ను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ డాక్టర్ డి.రవీంద్ర గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మెప్మా సిటీ ఇన్‌ఛార్జీ శివకుమార్ మిర్చి మసాల పౌడర్ మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గ్రాంట్ రూపంలో పొందిన యూనిట్‌ను విజయవంతంగా నడిపి, ఇంకొక యూనిట్‌ను ప్రారంబించే విధంగా విజయవంతంగా నడపాలని అన్నారు. టీఎల్‌ఎఫ్ అధ్యక్షులు సుహాసిని మాట్లాడుతూ మెప్మా మేనేజింగ్ డైరక్టర్, శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ప్రాజెక్టు డైరక్టర్ రవీంద్ర సంయుక్త ప్రోత్సాహంతో ఈ యూనిట్‌ను విజయవంతంగా నడిపి అందరికి ఆదర్శంగా ఉంటామని అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది, ఎల్‌హెచ్ సుధాకర్, టీఈ వంకదారి అంకయ్య, సీఎంఎం పెంచలయ్య, సీఓ లక్ష్మీ, సీఎల్ ఆర్‌పీలు సుమలత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో మెరుగైన సేవలు




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి25,ప్రభాతవార్త** నెల్లూరు నగర ప్రజలకు మరింత మెరుగైన పౌరసేవలు అందించేందుకు కార్పొరేషన్ అధునాతన కమాండ్ కంట్రోల్ రూమ్ బాగా ఉపయోగపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అత్యాధునిక హంగులతో,అన్ని రకాల వసతులతో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఆదాల ప్రభాకర్‌రెడ్డి,జడ్పిచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి జయవర్ధన్,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్ వెంటరాగా మంత్రి కాకాణి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు,మెరుగైన పౌరసేవలను అందించేందుకు తీర్చిదిద్దిన అధునాతన కేంద్రం నెల్లూరుకే ముకుటాయమానంగా నిలస్తుందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి సత్వరమే వాటిని పరిష్కరించేందుకుఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అపరిశుభ్ర ప్రాంతాల గుర్తించడం,వెంటనే శుభ్రపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.నగరంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలు ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తూ ఆయా విభాగాలను అప్రమత్తం చేస్తూ ప్రజలకు మేలైన సేవలను అందించవచ్చునని అన్నారు .సంక్షేమంతోపాటు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం తమ ప్రభుత్వానికే సాధ్యమన్నారు.ప్రజా సమస్యలు వారి పరిష్కారం గురించి ఎవరైతే నిత్యం ఆలోచిస్తారో వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని,నగర ప్రజలకు సమర్ధవంతమైన సేవలందిస్తున్న మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్ కూడా ఎప్పటికీ గుర్తుంటారన్నారు.అత్యాధునిక వసతులతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పౌరసేవలు మరింత మెరుగుపడి,ప్రజల జీవనప్రమాణాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.కమాండ్ కంట్రోల్ రూమ్‌ను తీర్చిదిద్దిన నరగపాలక సంస్థ కమిషనర్,సిబ్బందికి తమ అభినందనలని జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. నగరప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణానికి నిధులు అందించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు నగర ప్రలకు తరుపున మేయర్ స్రవంతి ధన్యవాదాలు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును వివరిస్తూ 10500చదరపు అడుగుల విస్తీర్ణం 8కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మించామని,నగరాన్ని నురుగా పర్యవేక్షిస్తూ,ప్రజా సమస్యలను సత్వరమే తెలుసుకుంటూ,వారి పరిష్కారానికి వెనువెంటనే చర్యలు చేపట్టేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందన్నారు.వివిధ సమావేశాలు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం కూడా చేపట్టామన్నారు.ముందుగా ముఖ్య అతిధులుగా హాజరైన వారు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు,కమాండ్ కంట్రోల్ రూమ్ అన్ని వసతులతోనిర్మించారని కొనియాడారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని కలిసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో గురువారం కావలి స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సి.ఎ.లక్ష్మణస్వామి కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యేని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ఎమ్మెల్యేతో ముచ్చటించారు.

## ఆడుదాం ఆంధ్రా కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** కావలి జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలలో భాగంగా గురువారం నిర్వహించిన కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కావలి కబడ్డీ క్రీడాకారులను, అల్లూరు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను ఎమ్మెల్యే ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్, టెన్నీస్,ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కావలి నియోజకవర్గంలోని పిఇటిలను ఎమ్మెల్యే సత్కరించారు. ఆడుదాం ఆంధ్రా మెమోంటోను అందజేశారు. బెస్ట్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ క్రీడాకారులకు కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి 5 వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణ, మున్సిపల్ శ్రావణ్‌కుమార్, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు గొట్టిపాటి కొండపనాయుడు



**జలదంకి,జనవరి25,ప్రభాతవార్త:** స్వశ్ఛమైన విలువలు రాజకీయాలలో, నీతి నియమాలలో అందరికి ఆదర్శప్రాయుడుగ వెలుగొందిన గొట్టిపాటి కొండపనాయుడు కలకాలం గుర్తుండిపోయే నాయకుడని పలువురు వక్తలు కొనియాడారు.దివంగత నేత జికెఎన్ 22వవర్ధంతిని గురువారం జలదంకిలో తెలుగుదేశంపార్టీ ఘనంగ నిర్వహించింది.స్తానిక పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అభిమానులు,నేతలు ఆయన ఘనతను కొనియాడారు.పాతతరం రాజకీయాలలో ఒక వెలుగొంది వేనోళ్ళకొనియాడబడినజికెఎన్ వ్యక్తిత్వాన్ని ఎంతచెప్పినా తక్కువేనని అలాంటి నేత అరుదుగ కనిపిస్తారని అన్నారు.అప్పట్లోనే అయన స్వగ్రామం జలదంకి మండలంగట్టుపల్లి చింతలపాళెం నలుదిశలా పేరుగాంచిందని గుర్తుచేసుకున్నారు.జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల,ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు,ప్రాదమిక ఆరోగ్యకేంద్రం ఇలా ఒకటేంటి అన్ని వసతులను కల్పనకు కృషిచేసి ఎందరో పేద విద్యార్ధులకు ఉన్నతచదువులు అందించిన మహోన్నతుడని కొనియాడారు.రాజకీయాలలో ఉత్సాహంచూపే ఎందరో యువకులను ఉన్నతవిలువలలో ఎదిగేలాచేసి భుజంతట్టి ప్రోత్సహించిన నాయదులాంటి నేత ప్రస్తుత రాజకీయాలలో అరుదని పేర్కొన్నారు.అందరు పెద్దాయన అని సంభోదింపబడే కొండపనాయుడు కావలి శాసనసభ్య డిగ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని అన్నారు.ఉత్తరకాలువ సాధన, జలదంకి మండల ఏర్పాటుకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు దృష్టికి తీసుకుపోయి ఒప్పించి విజయం సాదించిన నేతని ఎవ్వరుకూడా ఎలామరువగలరని గుర్తుచేసుకున్నారు.టిడిపి మండల పార్టీ అద్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి నియోజ కవర్గ తెలుగుదేశంపార్టీ రైతు అద్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి,నేతలు కంచర్ల వినోద్‌నాయుడు, పచ్చా పెంచలనాయుడు,ఉన్నం రవినాయుడు,నలమోతు చెంచునాయుడు,మార్నేని మాలకొండయ్య, ఉప్పుటూరి సుధీర్,జనసేన నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య,తొట్టింపూడి సురేంద్ర,మబ్బు ప్రసాద్,రామానాయుడు మాదిరెడ్డి సుబ్బారెడ్డి,చామదల తిరుమలరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి చరమగీతం పాడనున్న ప్రజలు



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** వైసీపీ నేతలు ఈ నాలుగేళ్ళ ఎనిమిదిల్లో చేసిన అకృత్యాలకు మరోమూడు నెలల్లో వైసీపీకి ప్రజలు చరమగీతం పాడనున్నారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు హెచ్చరించాడు. గురువారం నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో ఉన్న మధు నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా హత్యలు, మానభంగాలు, దోపిడీలు, దుర్మార్గాలు మితిమీరిపోయాయన్నాడు. టీడీపీ కార్యకర్తలు ఓటు వెరిఫికేషన్ చేసినా కూడా వారిపై దౌర్జన్యాలు,దాడులకు వైసీపీ నేతలు పాల్పడ్డారని ఆయన ఆరోపించాడు. ఓటీపిని వైసీపీ వాలంటీర్లు అడగవచ్చు, టీడీపీ కార్యకర్తలు ఓటీపిని అడగకూడదాని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌ని సూటిగా ప్రశ్నించాడు. అంగన్వాడీ కార్యకర్తలు, ముస్లిం కార్మికులపై అక్రమకేసులు పెట్టి వారిని వేధించడం దారుణమన్నాడు. నగరాన్ని అభివృద్ధి చేసింది నారాయణ అయితే తాను చేసినట్లు అనిల్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నాడు. రాష్ట్రంలో మూడుమసాల్లో టీడీపీ జెండా రెపరెపలాడనుందని ఆయన ధీమా వ్యక్తంచేశాడు.

## స్వేచ్ఛాయుత వాతవరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి



**చేజర్ల జనవరి 25 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతవారణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని చేజర్ల మండల తహసిల్దారు పి.కృష్ణా తెలియజేశారు.ఈ సందర్భంగా 14 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.మొదటగా చేజర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్దిని, విద్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుదంతో సమానం అని తెలియజేశారు. ఉత్తమమైన నాయకుల్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఉపయోగపడుతుందని సూచించారు.ఈకార్యక్రమంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్ధులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు పి.విజయ్,సిబ్బంది పాల్గోన్నారు.

## నిష్పక్షపాతంగా ఓట్లు వేసేందుకు కృషి



**సీతారామపురం జనవరి 25 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల నేపధ్యంలో భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు చేత నిష్పక్షపాతంగా పారదర్శకంగాఓట్లు వేయించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆర్ఐ శ్రీనివాసులు,విఆర్ఒ శ్యామ్యూల్ రెవిన్యూ సిబ్బందితో కలిసి తహసిల్దారు కార్యాలయంలో గురువారం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజాస్వామ్య దేశం అయిన భారతదేశ పౌరులుగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిజాయితీగా పారదర్శకంగా జరిగేందుకు పనిచేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గోన్నారు.

## పబ్బులేటిపల్లిలో వికసిత్ భారత్



**సీతారామపురం జనవరి 25 ప్రభాతవార్త :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించేందుకుఅధికారులు వికసిత్‌భారత్ వికాస్ కార్యక్రమాన్ని మండలంలోని పబ్బులేటిపల్లి సచివాలయం నందు బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్దానిక ఇండియన్ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకుడు పి.సి అల్లూరు రాజు పాల్గోని ఆయన మాట్లాడుతు ఉజ్వల పథకంలో భాగంగా అర్హులైన లబ్దిదారులకు గ్యాస్ కనక్షన్లు అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం అధి కారులు వారివారి శాఖల పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో పబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదెయ్య, అగ్రికల్చర్ ఏఇఒ నారాయణ, హౌసింగ్ వర్క్ఇనస్పెక్టర్ చెన్నారాయుడు, విఆర్ఒ శామ్యూల్, తదితరులు పాల్గోన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** దివ్యాంగుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వికలాంగుల కమిటీ ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాలేపాటి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులను గుర్తించి వారికి చేదోడు, వాదోడుగా వున్న తెలుగుదేశం పార్టీని మనమంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. దివ్యాంగుల అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. అందుచేత రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆయన పిలుపునిచ్చారు. మండవ వెంకట్రావు మాట్లాడుతూ జగన్ సర్కార్ పెన్షన్ పెంచలేదన్నారు. రుణాలు మంజూరు చేయలేదన్నారు. అన్న క్యాంటిన్ రద్దు చేశారన్నారు.వివాహ ప్రోత్సాహ బహుమతుల్ని ఎగనామం పెట్టారన్నారు. రకరకాల నిబంధనలతో ఎలక్ట్రానిక్ మోటార్ వాహనాలను మంజూరు చేయకుండా నిలుపుదల చేశారన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో వికలాంగుల కోసం ఒక్క జగనన్న కాలనీ కూడా మంజూరు చేయలేదన్నారు. కనీసం వికలాంగులకు ట్రైసైకిళ్ళను కూడా మంజూరు చేయలేని చేతగాని జగన్ సర్కార్‌కు ఎందుకు ఓటేయాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని దివ్యాంగులందరూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

## ఎఎన్‌యం శివకుమారిపై చర్యలు చేపట్టాలి



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ గాయత్రినగర్‌లో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న ఎస్.కె.సులాన్‌బీని ఎఎన్‌యం శివకుమారి దాడి చేసిందని ఆమెపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆశ వర్కర్స్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం అడిషినల్ డియంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షురాలు వసుంధరదేవి మాట్లాడారు. ఈ నెల 24వ తేది ఎంపిడివో కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రభుత్వ ఆసరా కార్యక్రమానికి విధులు నిర్వహించేందుకు సుల్తాన్‌బీ వెళ్లిందన్నారు. అక్కడే వున్న ఎఎన్‌యం శివకుమారి అసభ్యకరంగా మాట్లాడుతూ సుల్తాన్‌బీని దాడి చేయడం అక్కడ వున్న ప్రజలందరూ ఆశ్చర్యపోయారన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. అధికారులు అవమానంగా మాట్లాడుతున్నారన్నారు. అయినా ఓర్పుతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. అన్యాయంగా దాడి చేసిన ఎఎన్‌యం శివకుమారిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పసుపులేటి పెంచలయ్య, యూనియన్ నాయకులు గాయత్రి, అన్నమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రమాణం



**మనుబోలు, జనవరి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పుష్కరించుకుని తహశీల్దార్ శివకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్ధులచేత ప్రమాణం నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్ధులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీకాంత్, వీఆర్వో నాగార్జునరెడ్డి, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు లాల్ అహ్మద్, బాబు, వీఆర్వో గుంటూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన అబూబకర్



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** బారాషాహిద్ దర్గా మాజీచైర్మన్ అబూబకర్ వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి గురువారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాడు. 36వ డివిజనుకి చెందిన అబూబకర్ వైసీపీ ముస్లిం మైనార్టీలకు చేస్తున్న ద్రోహాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు కోటంరెడ్డి, అజీజ్‌లు తెలిపారు. అబూబకర్‌ని పార్టీ కండువాని కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నెల్లూరు మురళినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైకాపాని గెలిపించండి



**తోటపల్లిగూడూరు, జనవరి 25, ప్రభాతవార్త :** మండలంలోని పోట్లపూడి గ్రామంలో గురువారం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన చిల్లకూరు సుధీర్‌రెడ్డి, తన స్వగ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో చైర్మన్‌గా నియమి ంప బడటం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో మంత్రి కాకాణి ద్వారా, గతంలో ఎన్న డూ లేని విధంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సుధీర్‌రెడ్డి వివరించారు. తన ప్రమాణ స్వీకార సందర్భంగా విచ్చేసిన వైకాపా నేతలకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కోవెరపాలెం సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు, సీనియర్ వైకాపా నాయకులు వరకవిపూడి సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ డైరక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, నరకూరు నాయకులు వెలిచర్ల శ్రీనివాసులు గౌడ్, జడ్పీటీసీ శేషమ్మ, స్థానిక నేతలు బత్తిన హరి ప్రసాద్‌రెడ్డి, అడపాల అవినాష్రెడ్డి, పోలంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పి.హరికృష్ణరెడ్డి, ఏ.వివేక్ రెడ్డి, వేగూరు శ్రీనివాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు వజ్రాయుధం



**వింజమూరు,జనవరి25,ప్రభాతవార్త:** ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్తలో వజ్రాయుదమని వింజమూరు డిప్యూటి తహసిల్‌దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం జాతీయ ఓటరుదినోత్సవాన్ని పురష్క రించుకొని స్తానిక శివాలయం సెంటర్‌నుంచి పట్టణంలోని డిగ్రికళాశాలల విద్యార్థినీ విద్యార్ధులతో ర్యాలి బంగ్లా సెంటర్ వరకు నిర్వహించారు.బంగ్లా సెంటర్‌లో మానవహారంగ ఏర్పాడి ఓటు వినియోగంపై నినాదాలు చేశా రు.ఈసందర్బంగ డిప్యూటి తహసిల్‌దార్ శ్రీనివాసులు మాట్లాడుతు ఓటుహక్కు ప్రజాస్వామ్య వ్యవస్తకు ఆయువుపట్టని అన్నారు.స్తానిక సంస్తల ఎన్నికలనుండి అసంబ్లీ,లోక్‌సభ,రాజ్యసభ,రాష్టపతి ఎన్నికల వరకు ఓటే కీలకమన్నారు.ప్రతి వక్కరు నిజాయితీగ దేశ భవిషత్‌నుదృష్టిలో వుంచుకొని ఓటు హక్కును వినియెగించుకోవాలన్నారు.ప్రలోభాలకు లొంగకుండ ఓటు హక్కును వినియోగించు కోవాల న్నారు.ఓటు హక్కు వుంటేనే చాలదని ఓటు హక్కును సక్రమంగ వినియోగించుకున్న నాడే రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించు కోవచ్చన్నారు.రాజకీయ,ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక,ఆర్ధిక,సమానత్వాన్ని సాదించా లన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది,విద్యార్దులు సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ విజయానికి సంకేతం



**వింజమూరు,జనవరి25,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో చేపడుతున్న భవిషత్‌కు గ్యారంటి,బాబుష్యూరిటి కార్యక్రమంలో ప్రజలు చూపుతున్న ప్రజాభిమానమే రానున్న 2024 ఎన్నికల ఫలితాలకు సంకేతంగ నిలుస్తుందని ఉదయగిరిమాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు.గురువారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జైభీమ్‌నగర్,బిసి కాలనీలలోనిర్వహించిన బాబుష్యూరిటి భవిషత్‌కు గ్యారంటి ప్రజాదీవెన కార్యక్రమంలో భాగంగ బొల్లినేని ప్రతి ఇంటికి వెళ్ళి ఆప్యాయతగ పలకరిస్తుటిడిపి సూపర్‌సిక్స్ మేనిఫెస్టోను వివరించారు.అలాగే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటినుంచి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను వివరించారు.బొల్లినేనికి అడుగడుగున మహిళలు నీరాజనం పలికారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు 2019నుంచి రాష్టానికి జగన్‌రూపంలో శని దాపురించిందన్నారు.దీంతో రాష్ట్రం అన్ని విధాలుగ నాశనమైందన్నారు.మరలా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటేచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.ప్రజాదీవెన యాత్రలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.రాష్ట్రంలో అన్నిరంగాల పాలన గాడితప్పిందని,మరలా పాలనను గాడిలోపెట్టాలంటే చంద్రబాబుకే సాద్యమన్నారు.ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటినుంచి దాచుకోవడం,దోచుకోవడం మినహ జగన్‌మోహన్‌రెడ్డిచేసిందేమిలేదన్నారు.రాష్టాన్ని అప్పులపాల్జేసిన జగన్‌మోహన్‌రెడ్డి సిఎం పదవికి అనర్హుడన్నారు.గతంలో ఎన్నడూలేని విదంగ అదికార దుర్వినియోగానికి పాల్పడుతు ప్రతిపక్ష నేతలపై తప్పుడుకేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.నేడు చేపట్టిన ప్రజాదీవెన యాత్రలో ప్రజలు మరలా తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాలవారికి న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారని అన్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగ అమలయ్యాయన్నారు.రాబోయె ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటును వినియోగించుకొనివైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షుడు గొంగటి రఘునాదరెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్‌దంతులూరి వెంకటేశ్వర్లు,పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు,పార్లమెంటు అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య,మాజీఎంపిటిసి సభ్యులు గురుజాల వెంకటరమణయ్య,మాజీ మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు గూడ నరసారెడ్డి,యువ నాయకులు గణపంసుదర్శన్‌రెడ్డి,తాజామాజీ పట్టణ అద్యక్షులు కోడూరు నాగిరెడ్డి,ఎమ్.ఎస్ నాయుడు గురుజాల వాసునాయుడు,చావా మహేంద్ర,చెన్నుపాటిప్రసాద్,పాములపాటి మాల్యాద్రి,గంగపట్ల వెంగయ్య,ఆరికొండ శ్రీనివాసులు,బొగ్గవరపు వేణు,షేక్ అబ్దుల్‌నభి,అబ్బయ్యనాయుడు,ఏగినేనిశ్రీనివాసుల నాయుడు,కొత్త చెన్నకృష్ణయ్య,పెద్దేటి చెన్న చెన్నయ్య,సాదం ప్రవీణ్‌కుమార్,కొండపల్లి వెంకటేశ్వర్లు,జనసేన నాయకులు ఇమ్రాన్‌భాష,సుభాని,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో బోరు ఏర్పాటు



**వింజమూరు,జనవరి25,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంకవరం గ్రామంలో జలజీవన్ మిషన్‌లో భాగంగ గ్రామంలోని ఎస్.సి కాలనీలొసర్పంచ్ బోగిరెడ్డి మల్లీశ్వరి సూచనలతో బోరు ఏర్పాటు చేశారు.రానున్న వేసవిని దృష్టిలో వుంచుకొని ముందస్తు చర్యలలో భాగంగ గ్రామస్తులఅవసరం నిమిత్తం బోరు ఏర్పాటుచేసినట్లు బోగిరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సురేష్,కాలనీవాసులు నర్సయ్య,మాతంగి పెద్దన్న,కొమ్ము పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమక్షంలో బహిరంగ వేలం

**కొడవలూరు జనవరి 25 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో వెంచేసియున్న శ్రీ ఉదయ కళేశ్వరస్వామి వారి దేవస్థానము సందు జరుగు బ్రహ్మోత్సవాలలో సందర్భంగా బహిరంగ వేలంను గురువారం ఉదయం 11 గంట సమయంలో దేవస్థానం ఆవరణంలో గుంటూరు దేవాదాయ దర్మాదాయశాఖ, ఉప కమీషనర్ ఉత్తర్వులు ప్రకారంమరియు దేవాలయం ధర్మకర్తల మండలి ఆధ్వర్యం లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి. శాంతయ్యటెంకాయలు, పూజా ద్రవ్యములు గత సంవత్సరం 1లక్షా 51వేల రూపాయలు రాగా, ఈ పంవత్సరం 1లక్ష 73వేల రూపాయలు వచ్చిందని మరియుక్యాంటిన్ నిర్వహణకుగాను గత సంవత్సరం 40వేల రూపాయలకు రాగా, ఈ సంవత్సరం 47వేల రూపాయలు వచ్చిందని తెలిపారు. మిగిలిన రంగు రాట్నం, స్వామివారికి నివేదనకువినియోగించిన కొబ్బరి చెక్కల సేకరణ, తాత్కలిక షాంపులు, చెప్పులు బద్రపరుచు రుసుము వసూలు,స్వీట్ అంగడి నిర్వహణకుగాను ఫిబ్రవరి 2వతేది ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించునని లెతిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాక అధికారులు, ఇఓ శాంతయ్య, దేవస్థానం ధర్మకర్త మండలి, స్థానికులు మరియు దేవస్థానం సిబ్బంది తతదితరులు పాల్గోన్నారు.

## స్మశానానికి దారి ఇవ్వండి



**మనుబోలు, జనవరి 25, ప్రభాతవార్త :** మండలంలోని జట్ల కొండూరు, అరుంధతి వాడకు స్మశానానికి దారి లేక అవస్థలు పడుతున్నారు. ఉన్న స్మశాన స్థలాన్ని ఆ గ్రామంలో ఉన్న ఒక వ్యక్తి ఆక్రమించుకున్నట్లు అరుంధతిలో గురువారం స్థానిక తహశీల్దార్ శివకృష్ణయ్యకు అర్జీ ఇచ్చి ఫిర్యాదు చేశారు. ఈ ఆక్రమణలతో దారి కోల్పోయామని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## బెల్టుషాపు సీజ్

**మనుబోలు, జనవరి 25, ప్రభాతవార్త :** మండలంలోని గురివిందపూడి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును ఎస్సై అజయ్‌కుమార్ దాడి నిర్వహించి సీజ్ చేశారు. బెల్టు షాపు నిర్వహిస్తున్న చల్లా వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 44 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరిచేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఈ విషయమై ఈవోపీఆర్డీ , పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో దోమల ఉధృతి ఎక్కువగా ఉందని, ప్రతి పంచాయతీలో ఫాగింగ్ చేసేలా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా చెత్తా చెదారాలను కాలువల్లో ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్‌రావు, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## ప్రతి నూతన ఆవిష్కరణకు సుశిక్షణ అవసరం



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఈసీఈ పాలిటెక్నిక్ విద్యార్థులకు పీసీబీ డిజైనింగ్ అంశంపై ముగింపు వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి నూతన ఆవిష్కరణకు మంచి శిక్షణ ఎంతైనా అవసరం అన్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ నిరంతర శిక్షణ, నిత్య అధ్యయనం, నూతన ఆవిష్కరణలకు కారణమన్నారు. కళాశాల డీన్ డాక్టర్ టీవీఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల మనస్సులో నూతన ఆవిష్కరణల కోసం ఆలోచనలు పెంచేలా గీతాంజలి విద్యా సంస్థ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, ఐఐసీసీ కన్వీనర్ డాక్టర్ పి. చక్రపాణి, ఈసీఈ విభాగాధిపతి కె. శ్రావణి కుమారి, కోఆర్డినేటర్లు చైతన్య, సునీతలు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపవద్దు



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** క్షయ వ్యాధి సోకిన రోగులు ప్రభుత్వం ద్వారా అందించే ఖరీదైన మందు లను క్రమం తప్పకుండా వాడితే వ్యాధి సులువుగా నయం అవుతుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరులోని సచివాలయం-3 పరిధిలో గురువారం పీపీసీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి ఎంతో విలువైన మందులు కేవలం ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రమే ఉంటాయని, ఈ మందులను క్రమం తప్పకుండా వాడు కుంటే వ్యాధి నయం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వృద్ధుల ఇంటికి వెళ్లి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దిలీప్, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

## ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని , ఆ దశలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని విజిలెన్స్ సీఐ మానిక్యరావు అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు చెప్పే అంశాలను ప్రతి విద్యార్థి పూర్తిగా ఆకళింపు చేసుకుని రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో సివిల్ సప్లయిస్ శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ప్రత్యేక మెనూను ఏర్పాటు చేసిందని, దానిని పక్కాగా అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవడం పట్ల ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పలు సూచనలు చేశారు.

## నియోజకవర్గ ఖోఖో మహిళా విజేత.. గుమ్మలదిబ్బ సచివాలయం



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెంలో గురువారం జరి గిన నియోజకవర్గస్థాయి ఖోఖో మహిళా పోటీల్లో కోవూరు మండలం గుమ్మలదిబ్బ సచివాలయంకు చెం దిన బాలికలు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో దాగి ఉన్న నైపు ణ్యాలను వెలికి తీసేలా గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, పీఈటీ అజ య్‌లు ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి ఖోఖో పోటీల్లో విజేతలను కోవూ రు ఎంపీడీవో శ్రీహరి ప్రత్యేకంగా అభినందించి జిల్లా స్థాయిలో కూడా కోవూరు పేరును నిలబెట్టాలని పేర్కొ న్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోండి



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ ఛాంబర్లో డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య తన సిబ్బందితో కలిసి అర్హులైన ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞచేశారు.

## పీఎం విశ్వకర్మ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన లబ్ధిదారులు



**ఉదయగిరి, జనవరి25, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని బీసీ బాలుర వసతిగృహంలో పిఎం విశ్వకర్మ కార్య క్రమాన్ని అధికారులు ప్రారంబి ంచా రు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ 18 సంవ త్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ మీసేవా ద్వారా కానీ, సచివాలయాల ద్వారా కానీ తమ పేరును నమోదు చేసుకుని కుట్టుమి షన్, దోబీ, లాంటి మొదలైన చేతి వృత్తులలో ప్రావిణ్యం పొందడానికి శిక్షణా కార్యక్రమాలు మొదలు పెడుతున్నామని తెలిపారు. ప్రధానమంత్రి యోజన కార్యక్రమం ద్వారా శిక్షణా తరగతులు పూర్తయిన తర్వాత ఆయా వృత్తుల వారికి ఆయా వృత్తులకు సంబంధించిన పనిముట్ల కిట్లను 15వేల రూపాయల విలువచేసే సామాగ్రిని అందించడంతోపాటు సర్టిఫికెట్లు కూడా అందించడం జరుగుతు ందన్నారు. అనంతరం వారి నైపుణ్యాన్ని బట్టి బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల వరకు 5శాతం వడ్డీతో లోన్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుండి భారీ సంఖ్యలో లబ్ధిదారులు శిక్షణా తరగతులకు హాజరైయ్యారు.

## ప్రభుత్వ, ప్రైవేటురంగాలు నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** వైసీపీ అధికారంలోకి రావడంతోనే, జగన్ ప్రభుత్వ, ప్రైవేటురంగాలు సైతం నిర్వీర్యం చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు విమర్శించాడు. గురువారం నగరంలోని 47వ డివిజనులో ఆ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమం నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుబ్బారావు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించాడు. జగన్ ఎంత అవినీతిపరుడైతే న్యాయమూర్తి ఇంటికి రూ. 2కోట్లు విలువైన వజ్రాల వాచీ పంపాడని ఆయన ప్రశ్నించాడు. అవినీతికేసుల నుండి తనకు రక్షణగా నిలిచే అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్యవ్యవస్థలను విషపూరితం చేస్తున్నాడని మండిపడ్డాడు. ఓట్లు, సీట్లుకోసం కాకుండా రాక్షసుడు నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గతంలో పవన్‌కళ్యాణ్ చెప్పడం జరిగిందని ఆయన గుర్తుచేశాడు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో టీడీపీ, నగరంలో నారాయణ తిరుగులేని మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమావ్యక్తం చేశాడు.

## గ్రామీణ వైద్యులకు క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** గ్రామీణ వైద్యులందరు పిఎంపి, ఆర్ఎంపి, వైఎస్సార్ ఆరోగ్య విభాగంతో సహా క్యాన్సర్స్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగిఉండాలని రామచంద్రారెడ్డి ఆసుపత్రి వైద్యుడు, రాష్ట్ర ప్రజారోగ్యవేదిక అధ్యక్షుడు మేకల వెంకటరమణయ్య పేర్కొన్నాడు. గురువారం నగరంలోని విజయమహల్ గేటువద్ద ఉన్న రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో రమణయ్య చాంబర్లో గ్రామీణ వైద్యులు ఏర్పాటుచేసిన క్యాన్సర్‌పై అవగాహన, విజయవాడలో జరిగే గ్రామీణ వైద్యుల మహాసభవాల్ పోస్టర్‌ని రమణయ్య ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మారుమూల ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నది గ్రామీణ వైద్యులు మాత్రమేనన్నాడు. అటవీ, సముద్రతీర ప్రాంతాల్లో సైతం వీరిసేవల వల్లనే ప్రజలు ఆరోగ్యంతో ఉన్నారనేది వాస్తవమన్నాడు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని, వారి కుటుంబంలో ఒకరిగా వీరు వైద్యసేవలు అందిస్తున్నారని, వారులేని ప్రాంతమంటూ ఏదిలేదన్నాడు. ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యంపైనే వారు శ్రద్ధవహించి ప్రాథమిక వైద్యసేవలు నిర్వహిస్తున్నారని, సమస్యలను పరిష్కరించేందుకు, వారి ఐక్యతను చాటేందుకు ఫిబ్రవరి 4న విజయవాడలో భారీర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపాడు. క్యాన్సర్ అవగాహనపై ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గర్వించదగ్గ విషయమని కొనియాడాడు. విజయవాడలో జరిగే అవగాహన ర్యాలీలో ప్రతిఒక్క గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చాడు. క్యాన్సర్‌ని నివారించేందుకు ప్రజల్లో, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నాడు. అనంతరం ఆయనను శాలువా, బొక్కేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షుడు కె రవీంద్రబాబు, ఎం రోజారాణి, షేక్ గౌస్‌బాషా, శాఖవరపు వేణుగోపాల్, చిట్లూరు వీరయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, ఎం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు జనబాంధవుడు గొట్టిపాటి కొండపనాయుడు



**కావలి రూరల్, జనవరి 25 ప్రభాతవార్త :** రైతాంగం కోసం, పేద, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేసిన రైతు జనబాంధవుడు, కావలి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు అని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్, నుడా మాజీ వైస్ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు పాలడుగు రంగారావు తెలిపారు. గొట్టిపాటి 22వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి ఏరియా వైద్యశాల వద్ద వున్న ఆయన విగ్రహానికి పాలడుగు రంగారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్టిపాటి కొండపనాయుడు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. చిన్నపెద్ద, ఉన్నవాడు, లేనివాడు అనే తేడా లేకుండా అందరితో స్నేహపూర్వకంగా వుండి ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా వుండేవారన్నారు. ఆయన స్వర్గస్తులై 22 సంవత్సరాలైనా ఆయన శిష్యులు, గొట్టిపాటి కొండపనాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గొట్టిపాటి వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటూ భావితరాలకు ఆయన చేసిన సేవలు తెలియజేయడం సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నేతలు కాకి ప్రసాద్, ఉప్పుటూరి బాలగురుస్వామి, ఉప్పాల వెంకట్రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి




**ఉదయగిరి, జనవరి25, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని శ్రీ మేకపాటి డిగ్రీ కళాశాలలో ఎన్నికల స్పెషల్ అధికారి ప్రేమ్‌కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగావారిచే ప్రతిజ్ఞ చేయిస్తూ భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవడానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉంటామని విద్యార్థినీ విద్యార్థులుప్రతిజ్ఞ చేశారు. ఆర్వో ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఓటర్ల రాబోయే ఎన్నికల్లో తమ ఓటును నిరభ్యంతరంగా, స్వచ్ఛందంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ఉచిత మెగా లివర్ స్క్రీనింగ్ క్యాంప్



**కావలి రూరల్, జనవరి 25 ప్రభాతవార్త :** కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో ఈ నెల 28వ తేది ఉచిత మెగా లివర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెన్నై గ్లెనీగల్స్ సిటీ వైస్ ప్రెసిడెంట్ వాకా భాస్కర్‌రెడ్డి కోరారు. కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో గురువారం కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్. ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వాకా భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. చెన్నై గ్లెనీగల్స్ హెల్త్ సిటీ, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 28న ఉచిత మెగా లివర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో చెన్నై గ్లెనీగల్స్ హెల్త్ సిటీ సీనియర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వైద్య నిపుణులు డాక్టర్ రజనీకాంత్ పచ్చా పాల్గొని తగిన సలహాలు, సూచనలు అందజేస్తారని తెలిపారు. ఫ్యాటీ లివర్ వున్న వారికి ఫైబ్రోస్కాన్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా జాండీస్ (పచ్చ కామెర్లు), రక్తపు వాంతులు, రక్త విరోచనాలు, లివర్ క్యాన్సర్, లివర్ ఫెయిల్యూర్, ఆల్కహాలిక్ లివర్ డిసీజెస్, హైపటైటీస్‌బి/హైపటైటీస్ సి, ఫ్యాటీ లివర్, గాల్‌బ్లాడర్ క్యాన్సర్ తదితర సమస్యలు వున్న వారు సంప్రదించాలని కోరారు. లివర్ క్యాన్సర్ ఎక్కువగా ఆల్కాహాల్ సేవించడం ద్వారా, వైరస్ వల్ల, ఫ్యాటీ లివర్ ద్వారా రావడం జరుగుతుందన్నారు. ఫ్యాటీ లివర్ ఎక్కువగా వుంటుందని దీనిని తెలుసుకోవడానికి 10 వేల రూపాయలు విలువ కల్గిన ఫైబ్రోస్కాన్ పరీక్ష ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా లివర్ జబ్బులపై అవగాహన లేనందున ఇలాంటి ఉచిత క్యాప్ నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుందన్నారు. ఈ లివర్ జబ్బులు వయసుతో సంబంధం లేకుండా వస్తాయన్నారు. లివర్‌కు సంబంధించిన వ్యాధులు ప్రమాదకరమైనవి కావని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందాలని కోరారు.

## క్షతగాత్రుడికి ఆర్థిక సహాయం

**బిట్రగుంట, జనవరి 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గోగుల సునీల్‌కు పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఇటీవల తీవ్రంగా గాయపడ్డ సునీల్‌ని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు కావలిలో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశామని ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ తండ్రి సురేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం



**బిట్రగుంట, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నికలలో గెలిపించుకోవాలని మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్ నత్తం అంజమ్మని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కుని దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సమర్ధవంతమైన నాయకత్వం వుంటే అభివృద్ధి కూడా పురోగతిలో వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు విఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం




**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాలలో జాతీయ ఓటర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఓటర్లకు ఓటు యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని అన్నారు. ఓటు అనేది వజ్రాయుదలం లాటిందని ఆయన తెలిపారు. ప్రతి ఏటా జనవరి 25 వ తేది ఈకార్యక్రమం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించందని అన్నారు. 18 సంవ్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అర్హుడని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## యువ రాజకీయ నేతలకు గొట్టిపాటి ఆదర్శం

**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎమ్మెల్యే, రైతు బాంధవుడు స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు యువ రాజకీయ నేతలకు ఆదర్శమని బిజెపి నేతలు కొనియాడారు. కావలి ఏరియా వైద్యశాల వద్ద వున్న గొట్టిపాటి కాంస్య విగ్రహం వద్ద గురువారం జరిగిన వర్ధంతి వేడుకలలో బిజెపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం యాదవ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణనాయుడు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు జలదంకి విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. గొట్టిపాటి సేవలు కొనియాడారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గొట్టిపాటి కొండపనాయుడు



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు జనబాంధవుడు స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు అని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బిజెపి రాష్ట్ర సహాయ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణలు తెలిపారు. కావలి ఏరియా వైద్యశాల వద్ద గురువారం గొట్టిపాటి కొండపనాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో వారు పాల్గొని గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొట్టిపాటి మన మధ్య లేక 22 సంవత్సరాలైనా ఈ ప్రాంత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. నీతివంతమైన రాజకీయాలు నడిపిన మహోన్నత వ్యక్తి గొట్టిపాటి అన్నారు. మాజీ ఎమ్మెల్యేగా ఎంతో సేవ చేశారన్నారు. రైతాంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. గొట్టిపాటి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. అనంతరం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలలో ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమాధర్, జ్యోతిబాబురావు, టిడిపి నేతలు పోట్లూరి శ్రీనివాసులు, బొట్లగుంట శ్రీహరినాయుడు, గుత్తికొండ కిషోర్‌బాబు, సోమశిల ప్రాజెక్టు మాజీ కమిటీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, కావలి, ఉదయగిరి నియోజకవర్గాల టిడిపి నేతలు, కార్యకర్తలు, జనసైనికులు భారీగా తరలివచ్చి పాల్గొని నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణు అనుయాయులు నివాళులు... మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన అనుయాయులు గొట్టిపాటి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు. గొట్టిపాటి చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాలరెడ్డి, పద్మనాభరెడ్డి, సతీష్‌రెడ్డి, పంగా వెంగళ్‌రెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, గొట్టిపాటి ఉమామహేశ్వరరావు, చిలకపాటి చంద్రశేఖర్, మద్దులూరి కొండల్, కె.గోపీకృష్ణ, శ్రీనివాసనాయుడు, అప్పల కళ్యాణ్‌చక్రవర్తి, దద్దాల వెంకటస్వామి, గుంజి సురేష్, కున్నం తిరుమలరెడ్డి, టి.డి.రాజు, గుర్రం మల్లికార్జున్‌చౌదరి, కుంతూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పీజుల దోపిడికి నీలయం రవీంద్రబారతి



**వెంకటాచలం జనవరి 25 ప్రభాతవార్త :** పీజులు దోపిడికి పాల్పడుతున్న రవీంద్రబారతి స్కూల్ యాజమాన్యపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ బి,రాష్ట్ర అధ్యక్షుడు వివిఎస్ చైతన్య డిమాండ్ చేశారు.మండల పరిదిలోని ఎర్రగుంట వద్ద ఉన్న రవీంద్రబారతి విద్యా సంస్థలు తల్లి దండ్రులను నిలువన మోసం చేస్తూ పీజులు దోపిడికి పాల్పడుతున్నారన్నారు .జిల్లా విద్యాశాఖదికారులు విచారణ చేపట్టి అదిక పీజులు వసూలు చేస్తున్నా రవీం ద్రబారతి విద్యా సంస్థలపై చర్యలు తీసుకో వలన్నారు.ఈటెక్నో ఒలంపియాడ్ కాన్సెట్ అనే రకాల కోర్సు ల పేర్లతో దోపిడికి పాల్పడుతున్నారు.లక్షల లక్షల పీజులు వసూలు చేస్తూ పీజులు చెల్లించని విద్యార్దులను క్లాస్ రూమ్‌ల నుంచి బయటకు పంపాతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారన్నారు.దీంతో ఈకార్యక్రములో జిల్లా ఉపాధ్యాక్షులు నరేంద్ర శేషు,ప్రాసాద్.రెహ్మాన్,కార్తిక్, రాము తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న గోరుముద్దను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకాన్ని గురువారం విజిలెన్స్ సీఐ మానిక్యరావు , తహసీల్దార్ కృష్ణప్రసాద్‌లు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్వయంగా ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో జగనన్న గోరుముద్ద పథకం ఎలా ఉంది.. ప్రతి రోజూ మెనూను సక్రమంగా అమలు చేస్తున్నారా.. ప్రతి రోజూ గుడ్డు, చిక్కీ ఇస్తున్నారా.. రుచి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏజెన్సీ తమకు నాణ్యమైన భోజనం అందిస్తుందని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా ఈ పథకాన్ని పర్యవే క్షిస్తున్నా రన్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ మెనూలో లేకపోయినా పచ్చడి, వడియాలు లేకపోయినా విద్యార్థులకు అందించడం పట్ల విజిలెన్స్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**కోవూరు, జనవరి 25 ప్రభాతవార్త :** కోవూరులోని ఎంపీడీవో కార్యలయ సమావేశ మందిరంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా ఆరు మంది సీనియర్ సిటిజన్స్ ను శాలువా, పూలమాలతో కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అదేవిధంగా ఈ దినోత్స వం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి పోటీ తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ఇటువంటి పోటీల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాసరచన పోటీల్లో వైకేఆర్అండ్‌కే కళాశాలకు సంబంధించిన టి. వెంకటలక్ష్మి ప్రథమ బహుమతి, ముఖేష్ పవన్‌కుమార్ ద్వితీయ స్థానం, ఎం. కౌషిక్ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా జూనియర్ స్థాయిలో ఎస్‌ప రైటింగ్‌లో టీఎన్‌సీ కళాశాలకు చెందినెం. శ్రీ మహాలక్ష్మి, ప్రథమ స్థానం, పి. సుబ్రహ్మణ్యం ద్వితీయ స్థానం, ఎం. కార్తీక్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. వక్తృత్వ పోటీల్లో పి. సమీరా ప్రథమ స్థానం, బి. మాధురి ద్వితీయ స్థానం, జి. వేణుగోపాల్ తృతీయ స్థానం, హైస్కూల్ స్థాయిలో నిర్వహించిన ఎస్‌ప రైటింగ్ వ్యాసరచన పోటీల్లో జేబీఆర్‌కు చెందిన సీహెచ్ శ్రీకృష్ణ ప్రథమ బహుమతి, పి. సాత్విక్ ద్వితీయ బహుమతి, పి. మొహీద్ తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. అదేవిధంగా వక్తృత్వ పోటీల్లో ఎస్‌డీ షాహిద్ అఫ్రీద్ ప్రథమ బహుమతి, ఎస్‌కే సమీరా ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ఎన్. హేమ దీపిక కైవసం చేసుకున్నారు. వీరందరికీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెండికప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సుబ్బయ్య, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, జ్యోతి, తదితరులు ఉన్నారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో తెలుగుదేశం పార్టీ నేతలు నిర్వహించనున్న రా కదలి రా సభ మైదానాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అజీజ్ ఏర్పాట్లపై దిశానిర్ధేశం చేశాడు. ఆయనతోపాటు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాబిర్‌ఖాన్, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, జహీర్, ఆలియా, కొట్టే వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## లాంచనంగా 85కోట్ల త్రాగునీటి ప్రాజక్టు పనులు ప్రారంభం



**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంకి ఇటీవల 85 కోట్లతో మంజూరు అయిన త్రాగునీటి ప్రాజక్టు పనులను మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ లాంచనంగా ప్రారంబించారు. రిజర్వాయర్ వద్ద టెంకాయికొట్టి ఫైప్‌లైను పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిదులతో సంగం బ్యారేజి వద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి ఈ ప్రాజక్టును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంజూరు చేయించారని అన్నారు. ఈప్రాజక్టు పూర్తి అయితే తరతరాలు బుచ్చిరెడ్డిపాలెంకి త్రాగునీటి సమస్య ఉండదని ఆమె తెలిపారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి లాంటి ఎమ్మెల్యే మనకు ఉండడం అదృష్టమని ఆమె ప్రశంసించారు.మరోసారి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, మరోసారి గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,టౌన్ సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సి లర్లు కోటంరెడ్డి లలితారెడ్డి,షేక్ షకిలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,రాచూరు సత్యనారాయణ, యానాదిరెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి,కౌన్సి లర్లు రహమత్‌భాషా, డాక్టర్ అల్లాబక్ష్,బెళ్ళం మల్లారెడ్డి నాయకులు పఠాన్ మహబూభాషా (చాందిని), కౌన్సి లర్ నస్రీన్, మహిళానాయకురాలు బట్టా ప్రవల్లిక తదితరులు పాల్గోన్నారు.

## అక్కచెల్లెమ్మలకు అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి




**ముత్తుకూరు,జనవరి25,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి అన్నారు.ఈ సందర్భంగా మండలం ఎంపిడివో కార్యాలయంలో వైయస్సా ర్ ఆసరా 4వ విడత జమ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో 4063ఎస్‌హెచ్‌జిగ్రూపులకు సుమారుగా 122కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు.అలాగే మండలంలో 790ఎస్‌జిహెచ్ గ్రూపులకు 22.93కోట్ల రూపామలు జమ చేశామని పేర్కొన్నారు.రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల అకౌంట్లో వైయస్సా ర్ ఆసరా రుణమాఫీ నగదును వేయడం జరిగిందన్నారు.ప్రతి వాలంటీర్ వారి కుటుంబాల దగ్గరకు వెళ్లి వారికి ఏయే పథకాలు వస్తున్నాయో తెలియజేసి వాటిద్వారా వచ్చే నగదును వారి ఖాతాల్లో నేరుగా జమచేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రూ3వేల పెన్షన్ పెంపు,మత్స్యకార భరోసా,తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి 25వేల రూపాయలచొప్పున మత్స్యకారేత నగదు పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని 175నియోజకవర్గాలో ఎక్కడా లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని,ఎక్కడా మట్టిరోడ్డు అనేది లేకుండా చేశామన్నారు.పెద్దఎత్తున మహిళలు సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,మునుకూరు రవికుమార్‌రెడ్డి,ఈదూరు రామ్మోహన్‌రెడ్డి,నెల్లూరు శివప్రసాద్,ఎంపీపీ గండవరం సుగుణ,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య,స్థానిక సర్పంచ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లింగ్‌లు స్కానింగుల ద్వారానే జరగాలి



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** బిల్లింగులంతా పూర్తిస్థాయిలో స్కానింగ్ ద్వారానే జరగాలని, బిల్లింగ్ ప్రక్రియపై ప్రతి సబ్‌స్టేషన్ డివిజనులో ప్రైవేటు అకౌంటింగ్ ఏజెన్సీ, విద్యుత్ రీడర్స్‌తో ఈనెలాఖరులోగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ ఆదేశించాడు. గురువారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ విజయన్ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క సర్వీసు ఐఆర్డిఏ బిల్లింగ్ జరగాలని, మాన్యువల్ బిల్లింగ్ చేయకూడదన్నాడు. మీటర్ ఆగిపోయినా, కాలిపోయిన యుద్ధప్రాతిపదికన మార్చాలని సూచించాడు. మీటర్లు రెడీగా ఉన్నాయని మీటర్లు మార్చకుండా ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించాడు. సంస్థకు రావాల్సి న బకాయిలను సకాలంలో చెల్లించని వినియోగదారుడిపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. పగటిపూట వీధిలైట్లు వెలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, అసిస్టెంట్ ఇంజనీర్లు కల్పన, అనిల్, నరసింహారావులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రతాప్‌రెడ్డి, వేమిరెడ్డి



**కావలి, జనవరి 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ ఏరియా వైద్యశాల వద్ద వున్న గొట్టిపాటి కొండపనాయుడు 22వ వర్ధంతి వేడుకలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. గురువారం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొట్టిపాటి మంచి రాజకీయ నాయకుడు అని వారు కొనియాడారు. ఆయన సేవల్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి



**కొండాపురం, జనవరి 25 ప్రభాతవార్త :** కొండాపురం మండలంలోని ఎర్రపల్లి గ్రామంలో గురువారం పేకాట స్థావరంపై కొండాపురం ఎస్ఐ ఖాజావలి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ఎర్రబల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద వున్న 8 వేల 500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కదలి రా సభ సన్నాహక సమావేశం



**నెల్లూరు జనవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** ఈ నెల 28న జరగనున్న రా కదలి రా సభపై గురువారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించాడు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి, అజీజ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రను రాష్ట్రంలోనేరూరల్ నియోజకవర్గంలో నభూతో నభవిష్యత్తు అన్నట్లు చేశామని, దానికి మించి చంద్రబాబు రా కదలి రా సభ ఉండాలన్నారు. 57శాతం ఓట్లతో, 160 సీట్లు టీడీపీ జనసేనల కూటమి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. చరిత్రలో అధికారపార్టీ అధికారాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. ప్రతి ఇంటికిపోయి టీడీపీ ప్రభుత్వంలో జరగబోయే అభివృద్ధిని వివరిద్దామనారు. జిల్లాలో 10కి 10సీట్లు టీడీపీ అఖండ విజయం సాధించేలా పనిచేయాలన్నారు.

## ఓటు భవితకు బాట



**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాలెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ జాతీయ ఓటర్ల దినోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మండల విద్యాశాఖాధికారి దిలీప్‌కుమార్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు ఓటు మన జీవితానికి భవితకు ఆధారమని,ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని అందరు ఓటింగ్‌లో పాల్గోనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమానికి వచ్చిన వారిచే ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అయిన ఓటర్లు ఈ సందర్భంగా సన్మానం చేశారు. నేలనూతల నారాయణమూర్తి 89 సంవత్స రాలు ,తిప్పావరుచుల నరసింహమూర్తి 72, పణితి వెంకటరమణయ్య 74, తీర్ధాల చంద్రశేఖర్ 70, రత్నమ్మ 70, వీరిని ఈ సందర్భంగా సన్మానించారు. వీరందరు 75 సంవత్స రాల స్వతంత్ర భారతదేశంలో ఎక్కువ సార్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ప్రిన్సి ఫాల్ సురేఖ, గిరిజ,ఆమని, అనిత, విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలింపు ప్రచారం అవాస్తవం



**నెల్లూరు రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో ఆయువు పట్టుగా నిలిచే కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మి నల్ తరలించేస్తున్నారంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి చేస్తున్న ప్రచారం అవాస్తవమని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టు సర్వీసులలో ఏ ఒక్కటి నిలిచినా ఉద్యోగులు, స్థానిక ప్రజలకు అండ గా తానే పోరాటానికి దిగుతానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల పట్ల పోర్టు యాజమాన్యం ఎలాంటి వ్యతిరేక నిర్ణయాలు తీసుకోలేదని, అలాంటి పరిస్థితి ఎదురైతే తాను ఊరుకోనన్నారు. తనకు పోర్టు యాజమాన్యం కంటే ఉద్యోగులు, స్థానిక ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. ఈ విషయంలో తనది వైఖరి చాలా స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. పోర్టు విషయంలో సోమిరెడ్డికి ఎలాంటి ముడుపులు ముట్టకపోవడంతోనే ఇలాంటి దుష్ప్రచారానికి దిగారని ఆరోపించారు. గతంలోనూ సెంకార్ప్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు సమయంలో పోరాటాలు చేస్తున్నట్లు సోమిరెడ్డి నటించి చివరికి వారితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాక చేతులెత్తేశాడన్నారు. ప్రస్తుతం కృష్ణపట్నం పోర్టు పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం ఆగేది లేదని, అలాంటి పరిస్థితి ఎదురైతే తాను ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. సోమిరెడ్డి కేవలం వైసీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలకు దిగుతున్నారన్నారు. పోర్టు కార్యకలాపాల వల్ల రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఉద్యోగులు, స్థానిక ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవాల్సి న అవసరం లేదన్నారు.

## మేనిపెస్టోకు నిజమైన అర్దం చెప్పిన జగనన్న



**సంగం జనవరి 25 ప్రభాతవార్త :** ఇచ్చిన హామిలు నెరవేర్చి మేనిపెస్ట్‌కు నిజమైన అర్దం చెప్పిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. గురువారం మండలకేంద్రమైన సంగంలో వైఎస్ఆర్ ఆసరా 4 వ విడత సంబరాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయనకు పొదుపు మహిళలు, ఎంపిఎం ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చేత కేకున్ కట్ చేయించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతు 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చారని అన్నారు.కరోనా కారణంగా రెండు సంవత్స రాలు రాష్టానికి ఎటువంటి ఆదాయం లేకున్నా మెనిపెస్ట్‌లో చెప్పిన ప్రతి హామిని నెరవేర్చారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలను విమర్శించిన చంద్రబాబునాయుడు అదే పథకాలు ప్రకటించడం వారి చిత్తశుద్దిని తెలియజేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమపథకాన్ని ప్రజలకు తెలియజేయాల్సి న బాధ్యత అక్క చెల్లెమ్మలదేనని అన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి,కంతాబత్తిన రఘునాదరెడ్డి,తహసిల్దారు నాగరాజు,ఎంపిడిఒ గోపి,పలువురు వైసిపినా యకులు కంతాబత్తిన రఘునాదరెడ్డి,పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి,ముడిమల్లికార్జునరెడ్డి,పెరుమాళ్ల శ్రీనివాసులు, సిద్దీపురం చంద్రారెడ్డి అధికారులు పాల్గోన్నారు.

## చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి



**నెల్లూరు టౌన్, జనవరి 25, ప్రభాతవార్త :** చట్ట సభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం బీసీ స్టూడెంట్స్ కార్యాలయంలో గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ఆంధ్ర రాష్ట్రానికి రాష్ట్ర అధ్యక్షులుగా మహిళలను నియమించడం స్వాగతిస్తున్నాం అని అన్నారు కాని రెండు పార్టీలలో బీసీ మహిళలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రాధాన్యత శూన్యం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పించలేదని, బీసీ అభివృద్ధికి చేసిందేమి కూడా ఏ మాత్రం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పదవిని చేపట్టిన షర్మిలమ్మ మీ పార్టీ బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటీకరణం చేయకుండా చేయగలదా మీరు ఏ హామీ ఇవ్వగలరో చేయండి, రాష్ట్రాన్ని విచక్షణారహితంగా విడగొట్టిన కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల రాష్ట్ర ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వగలరో ముక్కు సూటిగా చెప్పాలని నిలదీశారు. ఈ సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎం.ఆంజనేయులును నియమించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కే.దయాకర్, కే.జయరామరాజు, ఏ.మురళి, కే.సెంథిల్ కుమార్, ఎం.ఆకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-2 అభ్యర్ధులకు ఐదు సెట్ల స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయి



**నెల్లూరు టౌన్, జనవరి 25, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న గ్రూపు-2 అభ్యర్ధులకు ఐదు సెట్ల స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉందని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య తెలిపారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడుతూ నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు పాత మీ సేవ కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్నామని ప్రస్తుతం ఈ స్టడీ సర్కిల్లో బీసీ అభ్యర్ధులు గ్రూపు-2లో శిక్షణ పొందుతున్నారన్నారు. స్టడీ సర్కిల్లోని గ్రంధాలయంలో ఈ ఐదు సెట్ల స్టడీ మెటీరియల్ గురువారం నుంచి అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్ధులు ఈ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాల్సి ందిగా ఆయన కోరారు.

## పది కోట్ల సంక్షేమపధకాలు చూసి ఆశీర్వదించండి



**సంగం జనవరి 25 ప్రభాతవార్త :** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో విజయిభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి నాయకులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మీ ఇంటికి సంక్షేమం అందితేనే ,ప్రతి ఒక్కరికి మంచి జరిగితేనే నాకు ఓటు వేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో జగనన్న పాలనలో పూర్తి స్దాయిలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.చెర్లో వంగల్లు గ్రామానికి 10 కోట్లు రూపాయాలు సంక్షేమపధకాలు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం హయాంలో ఇంతటి అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు.వైఎస్ఆర్ ఆస్రా కార్యక్రమంలో నాల్గో వ విడత లో 6 వేల కోట్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్క చెల్లెమ్మల ఖాతాలో జమ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేని నాయకులు సన్మానించి ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి, కంతాబత్తిన రఘునాదరెడ్డి ,వంగల్లు నాయకులు మోహన్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి తుంగా ఇందూరదర్‌రెడ్డి,మాదవ్‌రెడ్డి, పలుశాఖల అధికారులు పాల్గోన్నారు.